

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

14 జూన్ 2025 పేజీలు : 08




# బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రామతీర్థంలో వెలసిన శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. నెల్లూరులోని ఆమె నివాస గృహంలో బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మత్స్యకార నాయకుడు ఆవుల వాసు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 16వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో చైర్మన్ సురేష్ స్థానికులు హరి, వెంకట రమణ, చంద్రశేఖర్, శ్రీనివాసులు, సీనయ్యలు పాల్గొన్నారు.

## కాకాణి బెయిల్ పిటిషన్ విచారణ 16కు వాయిదా



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపీ నాయకులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయి ల్ పిటిషన్ విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేస్తూ నెల్లూరు 5వ అదనపు జిల్లా జడ్జి, (ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక జడ్జి) శుక్రవారం ఉత్తర్వులు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్ పిటిషన్‌కు సంబంధించి శుక్రవారం స్పెషల్ పిపి విజయమ్మ కోర్టులో తమ వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో స్పెషల్ పిపి విజయమ్మ తమ వాదనలు పూర్తి కాలేదని, మరికొన్ని వాదనలు వినిపించడానికి సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. దీంతో న్యాయమూర్తి బెయిల్ పిటిషన్ విచారణను 16వ తేదీకి వాయిదా వేశారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు

# గడప గడపకూ వస్తున్నాం

### సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజక వర్గంలోని ప్రజా సమస్యలు తెలుసుకునేందు కోసం ప్రతి ఇంటి గడపకూ వస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త రాజగోపాలరెడ్డి, ఆయన సతీమణి సోమిరెడ్డి శృతి రెడ్డి తెలిపారు.

>> 2లో..

## మలుగుంట వద్ద

# రోడ్డు ప్రమాదం

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం సర్వేపల్లి సమీపంలోని మల్లుగుంట సంఘం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇడిమేపల్లి నుంచి జోసఫ్ పేటకు నారేత వేసేందుకు కూలీలతో వెళ్తున్న ఆటో, మార్గమధ్యలో ఓ ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంటనే

02 లో




# "రేషన్ బియ్యం అక్రమ దందా"

- చామదలలోని ఆ రెండు రేషన్ షాపులు నుండి అక్రమ రవాణా ?
- రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఆటో పట్టుకున్న పోలీసులు
- 11 బస్తాలు పట్టుకున్నామని వెల్లడించిన ఎస్ఐ
- 200 బస్తాలు పక్కదారి పట్టినట్లు సమాచారం ?

**జలదంకి, మేజర్‌న్యూస్ :**

జలదంకి మండలంలోని చామదల గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గ్రామంలోని రెండు రేషన్ డీలర్లు అయిన చింతం వెంకట సుబ్బారెడ్డి, వెంకటరమణారెడ్డికి చెందిన రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం రేషన్ షాపులకు ఇచ్చిన బియ్యంను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా గ్రామస్తులు తెలుసుకొని గ్రామంలోని నాయకులతో పాటు స్థానిక



పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో జలదంకి పోలీసులు చామదల గ్రామానికి వెళ్లి అక్రమంగా తరలిస్తున్న ఆటోలో ఉన్న 11 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అయితే అదే సమయంలో మరొక బులోరా వాహనంలో అక్రమం గా తరలిస్తున్న వాహనాన్ని జలదంకి పోలీసులు కనిపెట్టలేక పోయారు. ఆ సమయంలో జలదంకి ఎస్ఐ లత్తిపున్నిషా, సిబ్బంది చామదల గ్రామంలోని స్థానికుల సమాచారం మేరకు అక్రమ రేషన్ బియ్యంపై దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో ఆటోలో తరలిస్తున్న అక్రమంగా 11 బస్తాల పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చారు. అయితే అదే గ్రామంలో రెండు రేషన్ డీలర్ల నుంచి మరొక లారీలో దాదాపు 80 నుంచి 200 వరకు బస్తాల రేషన్ బియ్యం పక్కదారి పట్టినట్లు గ్రామానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి వాట్సప్ గ్రూపుల్లో కూడా వారు వివరంగా తెలిపారు. అయితే భయపడిన వారు తర్వాత మెసేజ్‌లు డిలీట్ చేశారు. చామదుల గ్రామంలోని డీలర్లు అయిన చింతం వెంకటసుబ్బారెడ్డి,

-మిగతా 2లో

# బదిలీ అయిన అధికారులను సన్మానించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో పట్టణ ప్రణాళిక విభాగం సిటీ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన సోమేశ్వరరావు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ప్రదీప్ కుమార్, ఎగ్జామినర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన మహమ్మద్ రఫీలు కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో శుక్రవారం కమిషనర్ వై.ఓ నందన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బదిలీపై వెళ్తున్న వారంతా నెల్లూరు నగరపాలక సంస్థ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని, నూతనంగా చేరబోయే సంస్థలలో కూడా ఇదే విధమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఎస్ఇ రామ్మోహన్ రావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురీలు వారిని సాదరపూర్వకంగా సన్మానించారు.







## రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానానికి
# పోటెత్తిన భక్తులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో విశేషంగా రాహుకాల ఉద్యాపన పూజలో 28 మంది పాల్గొని అమ్మవారికి చీర జాకెట్టు, 108 నిమ్మకాయల మాలలు సమర్పించారు. రాహుకాల దీపాలు చేసి అమ్మవారిని దర్శించుకొని ఉచిత ప్రసాద వినియోగ బెల్లంపొంగలి స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు వేదపారాయణం 6.30 గంటలకు సంధ్యామేళం, రాత్రి 7.30 గంటలకు కుంభ హారతులు, 8 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయి.





# ఆత్మకూరు ఎంపీడీఓగా రఫీఖాన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నూతన ఎంపిడివోగా పి.రఫీఖాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎంపిడివో పి.ఐజాక్ ప్రవీణ్ అనంతసాగరంకు బదిలీ కాగా, శ్రీకాళహస్తి నుండి ఆత్మకూరుకు రఫీఖాన్ బదిలీ అయ్యారు. ఆయన బాధ్యతలు స్వీకరించగా మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా రఫీఖాన్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా, సకాలంలో అమలుకు కృషి చేస్తానని, ప్రభుత్వ లక్ష్యాలు సకాలంలో అధిగమించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.




# రేషన్ బియ్యం అక్రమ దందా

*(మొదటి పేజీ తరువాయి)*

రేమాల వెంకటరమణారెడ్డిలు గత కొంతకాలంగా ప్రజలకు రేషన్ ఇవ్వకుండా ఆ రేషన్ బియ్యాన్ని అక్రమంగా మిల్లులోకి తరలిస్తున్నట్లు గతంలో కూడా తెలిసిందన్నారు. అయితే ఇటీవల రేషన్ డీలర్లకు వద్దే సరుకులు తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించందన్నారు. అయితే డీలర్లు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన 10 రోజులకే వారి ఇష్టానుసారం బియ్యం బస్తాలను అమ్ముకున్నట్లు తెలుస్తుంది. చామదల గ్రామంలో రెండు రేషన్ల డీలర్ల వద్ద నుండి అక్రమ రేషన్ బియ్యం దందాకు దాదాపు 150 నుండి 200 వరకు బియ్యం బస్తాలు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై గ్రామంలో ప్రజలను విచారించగా.. గ్రామంలో డీలర్లు ప్రజలకు అనుకూలంగా లేనట్లు తెలిపారు. గ్రామంలో మాత్రం రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేపట్టి డీలర్లకు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. కేసు నమోదు విషయంలో డీలర్ల పేర్లు లేకుండా బంధువులు పేర్లు పెట్టి కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. అయితే చామదుల గ్రామంలో రెండు రేషన్ డీలర్లు గత కొంతకాలంగా అక్రమ చామదుల్లోని లక్షలాది రూపాయలు దిగమింగినట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జలదంకి ఎస్ఐ లతిపున్నిసా వివరణ కోరగా.. జలదంకి మండలంలోని చామాదల గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గ్రామస్తులు సమాచారం అందించగా, స్థానిక సిబ్బందితో పాటు దాడులు నిర్వహించి ఆటోలో తరలిస్తున్న 11 రేషన్ బియ్యం బస్తాలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే జలదంకి రెవెన్యూ అధికారులు ఈ విషయంపై చామదల గ్రామంలో విచారణ చేపట్టారు. జలదంకి పోలీసులు గ్రామంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని నమోదు చేసి రెవిన్యూ అధికారులకు వివరాలు అందించారన్నారు. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం రేషన్ బియ్యం ఎక్కడ తరలిన 6ఏ కేసు నమోదు చేయాల్సి ఉండగా, మామూళ్లకు అలవాటుపడిన రెవెన్యూ అధికారులు 6ఏ కేసు నమోదు చేయకుండా డీలర్ల వైపు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై గ్రామంలోని ప్రజలు సైతం డీలర్లు తమకు కొంతకాలంగా ఇబ్బందులు పాలు చేశారని, అలాగే గత పది రోజులు క్రితం కూడా గ్రామంలో రేషన్ బియ్యం ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు రెండు రేషన్ డీలర్ల అనైతిక చర్యలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి.. ప్రజలకు రేషన్ సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.




# మల్లుగుంట వద్ద రోడ్డు ప్రమాదం



*(మొదటి పేజీ తరువాయి)*

ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, బాధితులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు
# గడప గడపకూ వస్తున్నాం



*(మొదటి పేజీ తరువాయి)*

శుక్రవారం మనుబోలు మండలం కాగితాలపూరులో శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ అంకమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజగోపాల్ రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం చేపట్టామన్నారు. గడప గడపకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ప్రతి సమస్య పరిష్కరిస్తామన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో వ్యవస్థలన్నింటిని గాడిలో పెడుతూ సుపరిపాలన అందిస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తోందని, దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్‌గా రూ.4 వేలు అందిస్తున్నారన్నారు. దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నారని, ఈనెల 12న తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ తల్లికి వందనం లబ్ధి చేకూరుతోందన్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి రాబోతోందని, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలులోకి రానుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు బాలకృష్ణ చౌదరికి
# ఎమ్మెల్యే సోమిరెడ్డి పరామర్శ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో బాలకృష్ణ చౌదరి తండ్రి కొల్లూరు వెంకటరమణయ్య చౌదరి మృతి చెందడంతో ఆయన భౌతికకాయానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాళులర్పించారు. బాలకృష్ణ చౌదరితోపాటు కుటుంబసభ్యులకు పరామర్శించారు. వెంకటరమణయ్య చౌదరి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు.

# 50శాతం రాయితీతో అదనపు విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరణ..

- కావేరినగర్ సెక్షన్ పరిధిలో 24వేల సర్వీసులు 3500 అడిషనల్ లోడ్స్
- 24గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉండాలి
- నెలాఖరు వరకు 50శాతం రాయితీ దరఖాస్తుల స్వీకరణ
- టెలీకాన్ఫరెన్స్ ద్వారా.. అసిస్టెంట్ ఇంజనీరు కె.కుమార్ సూచనలు



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** తక్కువ లోడ్‌తో కనెక్షన్ తీసుకొని అధిక సంఖ్యలో ఉప కరణాల వినియోగం వల్ల లోడ్ పెరిగి పరిమితికి మించి విద్యుత్ లోడ్ వాడకంతో తరచూ ఓల్టేజీ సమస్యలు ఎదుర్కొంటున్న గృహ వినియోగ దారుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం 50శాతం రాయితీతో అదనపు విద్యుత్ లోడ్ క్రమబద్ధీ కరణకు దిశగా అడుగులు వేస్తుందని కావేరినగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు కె.కుమార్ తెలి పారు. శుక్రవారం స్థానిక కావేరి నగర్ విద్యుత్ ఉపకేంద్రం నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా షిఫ్ట్ ఆపరేటర్లతో మాట్లాడిన అసిస్టెంట్ ఇంజనీరు కె.కుమార్ పలుసూచనలతో కూడిన దిశ నిర్దే శాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కావేరినగర్ సెక్షన్ పరిధిలో ఉన్న 24వేల రెగ్యులర్ సర్వీసులకు సంబంధించి 3500 అడిష నల్ లోడ్‌ను గుర్తించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉన్న గృహవినియోగదారులు, ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న విద్యుత్ రాయితీలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చాలన్నారు. ఇప్పటికే వాట్సాప్ గ్రూపు ద్వారా అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు సంబంధించిన జాబితాను ఆయా ప్రాంతాల్లోని షిఫ్ ఆపరేటర్లకు పంపడం జరిగిందని, స్పెషల్ డ్రైవ్ ద్వారా అడిషనల్ లోడ్‌ను గుర్తించి ఈనెల 31నాటికి 50శాతం రాయితీతో అదనపు విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరణ ప్రక్రియ లక్ష్యాన్ని పూర్తి చేసేం దుకు స్వచ్ఛందంగా కృషి చేయాలన్నారు. గతం లో చెల్లిస్తున్న ధరలో సగం రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. 50శాతం రాయితీ పొందెందుకు అవసరమైన దరఖాస్తులు చేసుకు నేందుకు ఈ నెలాఖరు వరకు గడువు ఉంద న్నారు. ఒక్కొక్క షిఫ్ట్ ఆపరేటర్ రోజుకు 15 సర్వీ సుల చొప్పున 50శాతం రాయితీతో అదనపు విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ల నమో దు ప్రక్రియను వేగవంతం చేసినట్లయితే వినియోగ దారులకు బిల్లు భారం తగ్గడం తోపాటు అన్ని విధాలా లబ్ది చేకూరుతుందని, అదేవిధంగా విద్యుత్ సంస్థ రెవెన్యూ పెరుగుతుందన్నారు. ఒక కిలోవాట్‌కు డెవలప్మెంట్ చార్జీల కింద రూ.2వేలు చెల్లించాల్సి ఉంటుందని, అదే అద నపు లోడు క్రమబద్ధీకరణ రాయితీ స్కీం కింద రూ.1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, సెక్యూరిటీ డిపాజిట్లో మార్పు ఉండదని, రూ.200 చెల్లించాలన్నారు. గత కొన్ని సంవత్స రాల క్రితం కనెక్షన్ తీసుకున్న వినియోగదారుడి వాడకం అప్పటితో పోల్చి చూస్తే మూడు నుంచి నాలుగురెట్లు పెరిగి ఉంటుందన్నారు. అదనపు లోడుతో సమస్యలు ఎదురవుతాయని. అధికా రులు చేపట్టే తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలతో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చిసర్వీసు క్రమబద్ధీకరించుకునే విధం గా డెవలప్మెంట్ చార్జీల్లో 50శాతం రాయితీ కల్పి స్తూ ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయిం చిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా గృహ వినియోగదారులకు అవగాహ న కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కావేరినగర్ సెక్షన్ పరిధిలోని కొత్తూరు, అంబా పురం, ఆమంచర్ల, దొంతాలి సౌతమోపూరు, కొండ్లపూడి, మొగళ్లపాళెం, అక్కచెరువుపాడు, దేవరపాళెం, ఒగూరు, విద్యుత్ షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలి



- క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి
- నెల్లూరు రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సోమశేఖర్‌రెడ్డి

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** విద్యుత్ ప్రమాదాల వల్ల చోటుచేసుకునే దురదృష్టకర పరిమాణాలను నివారించేందుకు ముందస్తు అప్రమత్తతో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆదేపూడి సోమశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్లోని నెల్లూరు రూరల్ డివిజన్ కార్యాలయ చాంబర్‌లో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాల నియంత్రణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కాళ్లకు చెప్పులు లేకుండా, అలాగే తడి చేతులతో మోటార్ల స్విచ్లు వేయడం, ఆపడం, పంట పొలాల్లో తెగిపడి ఉన్న కరెంట్ తీగలు (వైర్లను) ముట్టుకోవడం, ప్రమాదకరమన్నారు. పొలాల చుట్టూ ఏర్పాటు చేసే కంచెలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వరాదని, చేపలు, రొయ్యల చెరువుల చుట్టుప్రక్కల కరెంట్ వైర్లను నేలపై నుంచి తీసుకెళ్లరాదని, ప్రధానంగా జంతువులను వేటాడేందుకు ఉపయోగించే ఉచ్చులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వరాదని, రైతులు సాగుచేసే పంటపొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులను విద్యుత్ సిబ్బంది ప్రమేయం లేకుండా వేయరాదని, కంటోళ్లకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ తీగలకు సమీపంలో ఉండే చెట్ల కొ మ్మలు తొలగించే పనులు చేపట్టరాదని, గడ్డి, ఊక (పొట్టు) రవాణా వంటి వాహనాలు రాకపోకలు సాగించే సమయాల్లో ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ తీగల వల్ల పొంచి ఉన్న ప్రమాదం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఇళ్లపై వెళ్లే విద్యుత్ తీగలకు దగ్గరగా బట్టలు ఆరవె యడం, అదే ప్రదేశంలో ఆడుకునే పిల్లలను తగిన జాగ్రత్తలతో కట్టిడి చేయాల్సిన భాధ్యత తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై ఉందన్నారు. ముఖ్యంగా ఇళ్లలో హీటర్ వాడేటప్పుడు స్విచ్ ఆఫ్ చేసిన తర్వాతనే నీటిని ముటుకోవాలన్నారు. వర్షాలు కురిసే సమయాల్లో విద్యుత్ స్థంబాలు, వైర్లను.. అలాగే కరెంట్ షాక్కు గురైన వ్యక్తులను నేరుగా తాకడం అత్యంత ప్రమాదకరమన్నారు. పొడవైన ఇనుప పైపులు, చువ్వలు విద్యుత్ తీగలకు దగ్గరగా తీసుకెళ్లేటప్పుడు పొంచి ఉన్న ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ ఉపకరణాలు మాత్రమే వినియోగించాలని, వాహనాల లోడ్/అన్ లోడింగ్ సమయాల్లో విద్యుత్ తీగల పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరించడం శ్రే యస్కరమన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం. ఉన్నతాధికారులు సహకారం, ప్రజల భాగస్వామ్యాలతో రూరల్ డివిజన్ పరిధిలో ప్రమాద రహిత విద్యుత్ సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈసమావేశంలో నెల్లూరు రూరల్స్, ముత్తుకూరు, పొదలకూరు, రాపూరు సబ్ డివిజన్లకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యు.ప్రభాకర్రావు, జువ్విగుంట రాము. సుబ్రహ్మణ్యం, యు.సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా..

## మహిళ మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం పరిధిలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. పాలుకూరివారిపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ చల్ల హరిబాబు (ఏపీ.26.టీబీ.0442) శుక్రవారం ఉదయం 7.30 గంటల సమయంలో వ్యవసాయ కూలీలను పొట్టెంపాడు గ్రామానికి తీసుకెళ్తుండగా మల్లుగుంట సంగం వద్ద ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా ఒక మోటార్ సైకిల్ దారిలోకి రావడంతో ఆటో డ్రైవర్ అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మల్లి లక్ష్మీదేవి, వడ్డేర కులానికి చెందిన వ్యక్తి, ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరొకరైన ఫిర్యాదు దారురాలు చల్ల ప్రమీలతోపాటు ప్రయాణికులు చల్ల రమణమ్మ, బెల్లంకొండ రమణమ్మ, మల్లి రమణమ్మ, చల్ల రమణమ్మలకూ రక్త గాయాలయ్యాయి. గాయపడ్డవారిని వెంటనే నెల్లూరు ఏసీఎస్ఆర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

- నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీధర్

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీదక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఆధీనంలో ఉన్న 33/11 కెవీ రేబాల వారివీధి సబేస్టేషన్ మరమ్మత్తులు, అదేవిధంగా 11 కేవీ ఉస్మాన్‌సాహెబ్పేట, రామ్మగర్ ఫీడర్ల పరిధిలో కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు పనులు జరుగుతున్నందున బ్రాహ్మణవీధి, ఎన్టీఆర్ లే అవుట్, పుట్టవీధి, రామ్మగర్, మసీదు సెంటర్, ఏసీ సెంటర్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8గంటల నుంచిఉదయం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే క్రమంలో 33/11 కెవీ హరనాథపురం సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా పినాకినీ అవెన్యూ, ఆకుతోట, హరనాథపురం, సర్వేపల్లి కాలువకట్ట, చిల్డ్రన్స్ పార్క్, అయోధ్యనగర్, మధురానగర్, అపోలో హాస్పిటల్, బలిజపాళెం తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. 33/11 కెవీ బీవీనగర్ సబ్ స్టేషన్‌కు, 11కెవీ సంఘమిత్రనగర్ పరిధిలోని విద్యుత్ లైన్లకు మరమ్మత్తులు, చెట్ల కొమ్మలుతో లగించే పనులు జరుగుతున్నందున మాగుంట లే అవుట్, లెక్చరర్స్కాలనీ, మినీబైపాస్ రోడ్, రవీంద్రనగర్, ఉమ్మారెడ్డిగుంట, వనంతోపు, సంఘమిత్ర స్కూల్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇదే క్రమంలో 33/11 కెవి యనమలవారిదిన్నె సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్లకు మరమ్మత్తు పనులు జరుగుతన్నందున యనమలవారిదిన్నె, పద్మావతిగ్రీన్సిటీ, వడ్డిపాళెం, బలిజపాళెం పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, అదేవిధంగా 33/11 కెవి శెట్టిగుంటరోడ్ సబ్‌స్టేషన్లో మరమ్మత్తులు జరుగుతున్నందున శ్రీనివాసనగర్, జాకీర్ హుస్సేన్నగర్, కిసాన్నగర్, సింహపురి కాలనీ, మైపాడురోడ్, పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ మార్పులను సహృదయులైన విద్యుత్ వినియోగదారులు గమనించాలని, అత్యవసర విభాగం వారు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

# సిటీ వైసీపీ అధ్యక్షునిగా బొబ్బల శ్రీనివాస్ యాదవ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బొబ్బల శ్రీనివాస్ యాదవ్‌ను నియమించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతల్లో ఉత్సాహం నెలకొంది.

# ఆత్మకూరులో యోగాసనాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో శు క్రవారం కమిషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది తదితరులు యోగాసనాలు వేశారు. వివిద రకాలుగా వారు ఆసనాలు వేశారు. ఈనెల 21వతేదీ ప్రపంచ యోగాదేను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించామని కమిషనర్ పేర్కొన్నారు. యోగ వలన బహుళ ప్రయోజనకరమని, అందరూ అలవాటు చేసుకోవాలని, నిత్య సాధన చేయాలని ఆయన కోరారు. యోగ వలన మానసికప్రశాంతత, మానసికోల్లాసం, ఆరోగ్యం, క్రమశిక్షణ, తదితరాలు పెంపొందగలవని గంగాప్రసాద్ కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిల పిలుపుమేరకు ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగాడేలో అందరూ పాల్గొనాలని, ఆస్ఫూర్తితో అందరూ యోగాకు అలవాటుపడాలని గంగాప్రసాద్ కోరారు. ఈకార్యక్రమంలో కమీషనర్ తోపాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ అవసరం

## నారాయణ కళాశాల యోగా శిక్షణ కార్యక్రమంలో ఆర్ఐఓ వరప్రసాద్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రాంతీయ ఇంటర్ బోర్డు అధికారి (ఆర్ఐఓ) వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని హరినాథపురం నారాయణ జూనియర్ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ.. ఉదయం 5 గంటల నిద్రలేచి యోగా చేస్తే స్వచ్ఛమైన ఆక్సిజన్ శరీరానికి లభిస్తుందన్నారు. యోగాతో మానసిక రుగ్మతలకు చెక్ పెట్టవచ్చన్న ఆయన విద్యార్థుల్లో మానసిక ఉత్సాహం పెరుగుతుందన్నారు. అలాగే తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని వారి కష్టాన్ని గుర్తించాలని విద్యార్థులకు సూచించారు. ఎందరో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారని చెప్పుకొచ్చారు. విద్యార్థుల్లో ఏకాగ్రత ముఖ్యమన్నారు. ఏకాగ్రతతో లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చని విద్యార్థులను ఉత్సాహపరిచారు. యోగా గురువు పెంకు రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఏదో ఒక సమయంలో యోగా నిర్వహించాలని సూచించారు. యోగాభ్యాసం చేయడం వల్ల అనేక మానసిక రుగ్మతలు దూరం అవుతాయని చెప్పారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాలు వేయించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం మధుసూదన రెడ్డి డీన్ శ్రీనివాసులు ప్రిన్సిపాల్ కామాక్షి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దర్గాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయాలి

## ఎఐఎస్ ఎస్సీ నేత అహ్మద్ బాషా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధిచెందిన దర్గాల అభివృద్ధికోసం ప్రభుత్వం జాతీయ విధానం రూపొందించి, వాటి నిర్వహణకై ప్రత్యేక దర్గా బోర్డులను ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా సూఫీ సజ్జదానషీన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహమద్ బాషా ఖాలిది కోరారు. ఖాదరీయా ఆస్తానాలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రాచుర్యం పొందిన 600 దర్గాలున్నాయని, వాటిని ప్రతిదినం లక్షలాది భక్తులు దర్శించుకొంటున్నారని దర్గాల సంక్షేమం ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. దర్గాధిపతులు (సజ్జదానషిన్) ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించడం ద్వారా భక్తులకు మేలు చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దర్గాలలో హిందూ, ముస్లిం తదితర అన్ని కులమతాల భక్తులను సమానంగా పరిగణిస్తున్నామని తద్వారా మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇంకా దర్గాలలో సాంస్కృతిక అంశాలను ఏకీకృతం చేయడం ద్వారా సామాజిక ఐక్యత పెంపొందుతుందన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా యువతను తప్పుదోవ పట్టించే తీవ్రవాదచర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించి, యువతను సన్మార్గంలో నడిపించడం కోసం ఎఐఎస్ ఎస్సీ కృషి చేస్తోందని అహమద్ బాషా వెల్లడించారు. ఇస్లాం భారతీకరించడం ద్వారా దేశ సమైక్యతను సాధించడం, ప్రవక్త బోధించిన ప్రేమ, కరుణ, శాంతి, సామరస్య సోదర భావాలను పెంపొందించడం తమ సంస్థ ఆశయమన్నారు. సమావేశంలో ఆయనతో పాటు జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు దస్తగిరి అహ్మద్, జహూర్, ఖాజ పాల్గొన్నారు.

# ప్రజల మార్పు తోనే మలేరియా అంతం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల మార్పుతోనే మలేరియా అంతమని సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు తెలిపారు. శుక్రవారం మలేరియా మాసోత్సవాల సందర్భంగా వీసీ నాయుడు స్ట్రీట్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోనూ జాఫర్ సాహెబ్ కెనాల్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామాలయం వీధిలో అవగాహన ర్యాలీ అవగాహన సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలేరియా వ్యాధి అంతం మనతోనే జరగాలని చెప్పారు. వనరుల చేకూర్చుకొని మరల క్రొత్తగా ఆలోచించి మరలా ఉత్తేజం పొందాలని నినాదాలతో మలేరియా నివారణ మాస ఉత్సవాలు జరగాలని ప్రజలకు తెలియజేశారు. ఈ వ్యాధి నివారణకు దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని వ్యాధి లక్షణాలు కనబడని వెంటనే తగిన చికిత్స తీసుకోవాలని అందువలన ప్రజలు మలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం ఆ ప్రాంతంలో లార్వా సర్వే ఫీవర్ సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం జాఫర్ సాహెబ్ కెనాల్ పట్టణ ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జి.సునీల్, ఈ.శాంసన్‌బాబు, ఎస్.రామారావు సబ్ యూనిట్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్ చాణిక్య, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్నదాత సుఖీభవ పథకం కోసం ఈకేవైసీ పూర్తిచేయాలని, పేర్లు లేనివారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. పచ్చి రొట్ట విత్తనాల కోసం పేర్లు నమోదు చేయాలని, పీఎం కిసాన్ అర్హులను నమోదు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి డి. హరి కరుణాకర్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రక్త దాతలుగా రండి ప్రాన దాతలు కండి..



**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు హనుమాన్ జంక్షన్ సెంటర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో విశ్వభారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం, ఉదయం 9.30 గంటలకి మెగా రక్త దాన శిభిరం నిర్వహించబడుతుంది. కావున రక్త దాతలు, యువతి యువకులు భారీగా పాల్గొని రక్తదానం చేయవలసిందిగా విశ్వ భారతి సేవ సంస్థ అధ్యక్షులు, రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ నర్రావుల పుల్లారెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం మరొకరికి ప్రాణదానంగా ఉంటుందని మన రక్తం వల్ల మరొకరి జీవితం వెలుగులు నింపుకుంటుందని ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్కరూ అపోహలమని రక్తదానంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ నాగూర్ వలి తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. మోటచింతల పాలెం లోని సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేస్తున్నందున, విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కనుక ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా విద్యుత్ అవసరాలను తీర్చుకోవాలని ఆయన కోరారు కావున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# మండల వ్యవసాయ అధికారుల బదిలీలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో మండల వ్యవసాయ అధికారులు సాధారణ బదిలీలలో భాగంగా వివిధ మండలాలకు వెళ్లారు. ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పల్నాడు జిల్లా నూజెండ్లకు, వరికుంటపాడు ఏవో రవికుమార్ ప్రకాశం జిల్లా హనుమంతునిపాడుకు, మర్రిపాడు ఏవో రామ్మోహన్ నెల్లూరు డిఆర్సికి, దుత్తలూరు ఏవో సుబ్బారెడ్డి ఉదయగిరి టెక్నికల్ ఏఓగా నియమించబడ్డారు. మర్రిపాడు మండలానికి నెల్లూరు సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లో పనిచేస్తున్న శివరంజనిని ఏవోగా నియమించారు. మిగిలిన మండలాల్లో ఎవరిని నియమించలేదు. ఆమె శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

# 20న మండల సర్వసభ్య సమావేశం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరుగుతుందని ఎంపీడీవో అప్పాజీ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మూలె పద్మజ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని జడ్పీటీసి, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్ లు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. మండల స్థాయి అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలన్నారు.

NELLORE నెల్లూరు
శనివారం
॥ 14 జూన్ 2025 ॥
సూర్య www.suryaa.com


# ఐఏబి తీన్మానం ప్రకారం సాగునీటి విడుదల

- ఐఏబి తీన్మానం ప్రకారం సాగునీటి విడుదల
- 1.60 ఎకరాల ఆయకట్టుకు 16 టీఎంసీలు..
- త్రాగు అవసరాలకు 10 టిఎంసీల నీటి నిల్వలు
- భూమి లోకలైజేషన్పై ప్రత్యేక బుక్లెట్ సిద్ధం
- తెలుగుగంగ పర్యవేక్షక ఇంజనీరు ఎన్ రాధాకృష్ణారెడ్డి




**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఐఏబీ తీన్మానం ప్రకారం తెలుగుగంగలో అంతర్భాగమైన కండలేరు రిజర్వాయర్ పరీవాహక ప్రాంతాలోని రైతాంగానికి సాగునీరు విడుదల చేస్తున్నామని పర్యవేక్షక ఇంజనీర్ నర్ల రాధాకృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక తెలుగుగంగ సర్కిల్ కార్యాలయ చాంబర్లో ఆయన మాట్లాడుతూ.. కండలేరు నుంచి సాగునీటి విడుదలకు సంబందించి ఐఏబీ సమావేశంలో నిర్ణయించిన వివిధ అంశాలపై ఇంజనీరింగ్ అధికారులకు దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూగర్భజలాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు సాధ్యమైనంత వరకు ఆరు తడి పంటల సాగుపై దృష్టిసారించే విధంగా క్షేత్ర స్థాయిలో కళాజాత, దండోరా వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని ఐఏబీ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ప్రక్రియ కార్యాచరణలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. కండలేరు జలాశయం పరిథిలో 39,100 ఎకరాల భూమిని లోకలైజేషన్ (ఆయకట్టు కింద) చేర్చడం జరిగిందన్నారు. సర్వేనెంబర్ల వారిగా భూమి విస్తీర్ణం తాలూకు లోకలైజేషన్‌పై రైతులకు మరింత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఒక ప్రత్యేక బుక్లెట్ సిద్ధం చేయించి, మండలస్థాయి రెవెన్యూ అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఐఏబీ సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి త్రాగు, సాగు నీటివిడుదల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాను సారం మే 5 నుంచి పునఃప్రారంభించడం జరిగిందన్నారు. ఐఏబీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, సాగునీటి సలహా మండలి సభ్యులందరి ఆమోదంతో నిర్ణయించిన ప్రకారం 1.60 ఎకరాల ఆయకట్టుకు 16 టీఎంసీలు.. అదేవిధంగా త్రాగు అవసరాల నిమిత్తం మరో 10 టిఎంసీల చొప్పున నీటిని నిల్వ ఉంచడం జరిగిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకే కండలేరు ముంపు బాధిత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ మేరకు అభ్యర్థుల జాబితా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. చేపల చెరువులకు నీరు విడుదల చేయాలనే నిబంధన కానీ, ఇచ్చే పరిస్థిలు కానీ లేవన్నారు. ప్రజలు, రైతులు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు.

# పెండింగ్ వ్యవసాయ సర్వీసులు వెంటనే మంజూరు చేయాలి



- క్యూఆర్ కోడ్ స్కాన్‌తో విద్యుత్ బిల్లులు సరళతరం
- అధికారులు, సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉండాలి
- ఉమ్మడి జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి.విజయన్

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, నెల్లూరు జిల్లాల్లో విద్యుత్ పరికరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నందున పెండింగ్ వ్యవసాయ సర్వీసులు వెంటనే మంజూరు చేయాలని పర్యవేక్షక ఇంజనీరు వి.విజయన్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా నిరంతర కరెంట్ సరఫరాను అందించాలని, అధిక లోడ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి సంబందిత ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, మరమ్మత్తులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్పుచేసి అందించాలని సూచించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది రోజుకు 24గంటలపాటు వినియోగదారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలపై ఫోన్ చేసినప్పుడు తక్షణ స్పందనతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ బిల్లులను సరళతరం చేయాలనే ఉద్దేశ్యంతో ఫోనే, గూగుల్‌పే, పేటిఎం ప్రక్రియలను నిలిపి వేసిన విద్యుత్ పంపిణీ సంస్థ యాజమాన్యం.. నూతన విధివిధానాలతో అందుబాటులోకి తెచ్చిన క్యూఆర్ కోడ్ స్కాన్ విధానం జిల్లా అంతటా అందుబాటులో ఉందన్నారు. వినియోగదారులకు అందజేసే బిల్ డిమాండ్లో పొందుపరచబడిన క్యూఆర్ కోడ్‌ను ఫోన్ పే, గూగుల్‌పే, పేటిఎంల ద్వారా స్కాన్‌చేసి నగదు చెల్లించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి విద్యుత్ పెండింగ్ బకాయిలు లేని వినియోగదారులకు మాత్రమే ఈ తరహా బిల్లు ప్రస్తుతానికి జారీ అవుతుందన్నారు. అదేవిధంగా పరివి ఎతికి మించి విద్యుత్ లోడ్ వాడకంతో తరచూ ఓల్టేజీ సమస్యలు ఎదుర్కొంటున్న గృహ వినియోగదారులకు తక్కువలోడ్తో కనెక్షన్ తీసుకొని అధిక సంఖ్యలో ఉపకరణాల వినియోగం వల్ల లోడ్ పెరిగి సమస్యలు ఉత్పన్నమయ్యేందుకు పరోక్షంగా కారణమవుతున్నట్లు ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణకు దిశగా అడుగులు వేస్తుందని, గతంలో చెల్లిస్తున్న ధరలో సగం రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. 50శాతం రాయితీ పొందేందుకు అవసరమైన దరఖాస్తులు చేసుకునేందుకు నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉందన్నారు. మీ-సేవ కేంద్రాల తోపాటు విద్యుత్శాఖ (ఏపీఎస్పీడిసిఎల్.ఇన్) వెబ్‌సైట్ కూడా నేరుగా చెల్లించవచ్చున్నారు.

# మృతుని కుటుంబానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం జనార్ధనపురం గ్రామానికి చెందిన నల్లపునేని మల్లేష్ చౌదరి తమ్ముడు, నల్లపునేని నాగార్జున(28) శుక్రవారం మృతి చెందగా, స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, అందుబాటులో లేనందున ఆయన ఆదేశాల మేరకు మేనేజర్, మాలేపాటి చైతన్య, వింజమూరు టిడిపి నాయకులు కలిసి వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడు నల్లపునేని నాగార్జున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసుల యాదవ్, కొండపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



# నూతన ఏఓగా బాధ్యతలు స్వీకరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఏ.వాసు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పొదలకూరు ఏఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వింజమూరు వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీహరి నారాయణ కావలికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ.. రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# బదిలీ అయిన అధికారులకు సత్కారం : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో పట్టణ ప్రణాళిక విభాగం సిటీ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన సోమేశ్వరరావు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ప్రదీప్ కుమార్, ఎగ్జామినర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన మహమ్మద్ రఫీలు కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో శుక్రవారం కమిషనర్ వై.ఓ నందన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బదిలీపై వెళ్తున్న వారంతా నెల్లూరు నగర పాలక సంస్థ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని, నూతనంగా చేరబోయే సంస్థలలో కూడా ఇదే విధమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఎస్ఈ రామ్మోహన్ రావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురీలు వారిని సాదరపూర్వకంగా సన్మానించారు.

# భూములు కాపాడండి

- రెవిన్యూ శాఖకు గ్రామస్తులు వినతి పత్రం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ శాఖ అధికారులు కాపాడాలని స్థానిక దళితులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. శుక్రవారం తాసిల్దార్ స్వప్నకు ఈ విషయంపై వినతి పత్రం ఇచ్చారు. ఇతర గ్రామాల చెందిన బయట వ్యక్తులు భూముల ఆక్రమిస్తున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. అనాదిగా భూములను సాగు చేసుకుంటూ ఉన్నామని మా బతుకు పరిస్థితి ఏమిటని వాపోయారు. సమస్యను పరిష్కరిస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు.

# తహసిల్దార్‌ను అభినందించిన ఎంపీపీ కేతా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నూతనంగా తహశిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన పి.పద్మజను శుక్రవారం స్థానిక మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా విజయభాస్కరరెడ్డి ఘనంగా సన్మానించారు. ఆమెను శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించి ఆత్మకూరు తహశిల్దారుగా నియమితులైనందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆత్మకూరు మండలంలో రెవిన్యూసమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారించి రైతులు, ప్రజలకు సేవలందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించడమే విపిఆర్ విద్యా లక్ష్యం



- వీపీఆర్ విద్య పాఠశాలలో విద్యార్థులకు కిట్ల పంపిణీ
- పేద పిల్లల ఉన్నత చదువుకు కృషి చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- సీఎం చంద్రబాబు విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు
- వీపీఆర్‌ని ఇన్స్పిరేషన్‌గా తీసుకుని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి రావాలి
- సమాజాన్ని మార్చే శక్తిగా ఎదగాలి : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విలువలతో కూడిన విద్యను అందించడమే విపిఆర్ విద్య పాఠశాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కనుపర్తిపాడులోని విపిఆర్ విద్య పాఠశాలలో శుక్రవారం స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులతోపాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే, ఫౌండేషన్ చైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విలువలతో కూడిన విద్యను నిరుపేద పిల్లలకు అందించేందుకు 2016లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ విద్య పాఠశాలను ప్రారంభించారన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పేద పిల్లలకు మంచి విద్యను అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు కారణమైన ప్రిన్సిపాల్‌ను, అదేవిధంగా అధ్యాపక బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పేద పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే విపిఆర్ విద్య పాఠశాల ప్రధాన లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు వీపీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ ఏడాది 587 మార్కుల సాధించిన గాయత్రి అనే విద్యార్థిని ఉన్నత చదువులకు విపిఆర్ ఫౌండేషన్ సహాయం చేస్తుందన్నారు. విద్య విలువ తెలిసిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, ఆయన సేవా తత్పరతకు విపిఆర్ విద్య ఒక కొలమానమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాఠశాల విద్య అభివృద్ధి చెందుతుందని, ఇటీవల షైనింగ్ స్టార్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులను సన్మానించడం గొప్ప విషయమన్నారు. ఇటీవల షైనింగ్ స్టార్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. విపిఆర్ లాంటి వ్యక్తిని ఇన్స్పిరేషన్‌గా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. మీ ద్వారా మరో 10 మంది విద్యార్థులకు మేలు జరిగేలా కృషి చేయాలని ఆమె కోరారు. పిల్లల విద్యాభివృద్ధిపై ఆయా తల్లిదండ్రులు తప్పకుండా దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. క్రమశిక్షణ నేర్పించాల్సిన బాధ్యత అటు పాఠశాలతో పాటు ఇటు తల్లిదండ్రులపై కూడా ఉంటుందని చెప్పారు. రోజులో ఒక గంట సమయం విద్యార్థులతో గడిపితే అనేక విషయాలు తెలుస్తాయని అన్నారు. విపిఆర్ విద్య పాఠశాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థి అంటే సమాజంలో ఒక గౌరవం ఏర్పడాలన్నారు. ఇక్కడ క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ లేని విద్యార్థులను ఇంటికి పంపే విషయంలో ఎలాంటి సంకోచం ఉండదన్నారు. కాబట్టి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజాన్ని తీర్చిదిద్దేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.













# పేదోళ్ల సొంతింటి కల సాకారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించండి
- గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీలలో మిగులు స్థలాలను గుర్తించండి
- హౌసింగ్, రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్వంత ఇళ్ళులేని నిరుపేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఆమె నివాసంలో హౌసింగ్, రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కోవూరు నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు కావాలని పలువురు దరఖాస్తులు చేసుకొని ఉన్నారన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో అర్హులను గుర్తించి వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములతో పాటు గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్లలో మిగిలి ఉన్న ప్లాట్లు గుర్తించి అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పేదలకు న్యాయం చేసే దిశగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అరికట్టాలని ఆమె అధికారులకు సూచించారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చి పేదల ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ చేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యాక ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తహసీల్దారులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో ఆక్రమణల జోరు

**● అటకెక్కిన విచారణ ● పట్టించుకోని అధికారులు ● కోట్ల విలువగల భూమి కబ్జా**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఆక్రమణకు అడ్డుఆపూ లేకుండా ఉంది. రోడ్డు, తిప్ప, వాగు పోరంబోకు స్థలాలు యధేచ్ఛగా ఆక్రమించుకొని పెద్దపెద్ద నిర్మాణాలు చేయడం తెల్సిందే. కాగా మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌వద్ద నాలుగేళ్ళుగా యధేచ్ఛగా ఆక్రమణల పర్వం సాగుతుండగా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు అధికారులే ఆక్రమణదారులకు అండగా ఉన్నారన్న ప్రచారం సాగుతుండేది. ఇటీవల అక్కడ షాపింగ్‌కాంప్లెక్స్‌లు కూడా వెలిశాయి. కాగా 2022లో ఈ ఆక్రమణల పర్వంగురించి మేజర్‌న్యూస్ ప్రచురించగా అప్పటి ఆర్డీవో చైత్రవర్షిణి స్పందించి 20మంది సిబ్బందిని నియమించి సర్వేచేయించి నివేదికలు తెప్పించారు. అక్కడ గతంలో 116 ప్లాట్లతో పభుత్వం లేఅవుట్ వేసి దాదాపు 70మందికి పట్టాలిచ్చారని చెబుతుండేవారు. లేఅవుట్‌కు ఆవల కూడా స్థలాలుండేవి. కాగా 12మంది మున్సిపల్ సిబ్బంది శాంతనగర్ లేఅవుట్‌కు ఆవల స్థలాలు ఆక్రమించుకొని చిన్నపాటి రేకుల ఇళ్ళు నిర్మించారు. వారిలో ఒక్కరు మాత్రమే అర్హులని, మిగతా వారు పట్టాలిచ్చేందుకు కూడా అర్హులు కాదంటూ ఆర్డీవో నిర్ధారించగా తహశిల్దారు వారికి నోటీసులు కూడా ఇచ్చారు. అయినా వారు ఖాతరుచేయకపోగా వాటిని తొలగించే చర్యలు చేపట్టలేదు. మరికొందరు నాటి అధికారనేతల సహకారంతో స్థలాలను ఆక్రమించుకున్నారు. కొందరైతే రెండేసి, మూడేసి స్థలాలు కూడా ఆక్రమించుకున్నారని, కొందరు విక్రయించారని పలవురు చెబుతుంటారు. ఈవిషయమై అధికారుల దృష్టికి వెళ్ళినా పట్టించుకోలేదని పలువురు చర్చించుకుంటుండగా అధికారులు విచారణ జరిపినా ఎలాంటి చర్యలు లేవు.. కోట్లాదిరూపాయల విలువగల ప్రభుత్వ స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా, అదీగాక మున్సిపల్, రెవిన్యూ, హౌసింగ్ సిబ్బంది ఆక్రమించుకున్నా, నిర్మాణాలు సాగించినా బినామిపేర్లు అని ప్రచారం జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకుండా మౌనం దాల్చారు. ఇంతగా విచ్చలవిడి ఆక్రమణలపట్ల అధికారయంత్రాంగం స్పందించకపోవడం పలు సందేహాలకు తావిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇంతటి దోపిడీ వ్యవహారం ఆత్మకూరులో సాగుతుందని, మరెక్కడా ఇలాంటి విచ్చలవిడి పరిస్థితి ఉండబోదని, నాటి ప్రభుత్వంలోని వారే విపరీతంగా ఆక్రమించుకోవడం, అత్యంత విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఖచ్చితంగా వ్యవహరించే ఆత్మకూరు ఆర్డీవో స్పందించి సమగ్రంగా విచారణ, సర్వే చేయిస్తే వాస్తవాలన్నీ వెల్లడికాగలవని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. మరి చర్యలకు పూనుకుంటారేమో చూడాల్సి ఉంది.

## తహశిల్దారును సన్మానించిన టిడిపి నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహశిల్దారు పి.పద్మజను శుక్రవారం స్థానిక తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించిన అభినందనలు తెలిపారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి,మండల సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి తదితరులు తహశిల్దారు పద్మజను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి నూతనంగా ఇక్కడ నియమితులై భాధ్యతలు స్వీకరించడం సంతోషదాయకమని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో, ఆత్మకూరు మండలంలో పలు రెవిన్యూ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిశీలించి వేగవంతంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు ఆమెను కోరారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణసహకారమందిస్తామని చంద్రారెడ్డి, విజయ భాస్కరరెడ్డిలు ఆమెకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగుయువత నాయ కుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, టీడీపీ ప్రతినిధి సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఐదుమంది మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 5మంది కుటుంబాల వారికి శుక్రవారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి ప్రతినిధులు 10వేల రూపాయలవంతున 50వేల రూపాయలను అందజేశారు. వారు ఆయా కుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేల రూపాయలవంతున ఆర్థికసాయ మందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందలమందికి ప్రతినిత్యంత ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంత నిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజికసేవాకార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయలవంతున స్వంత నిధులు అందించేలా గత 13నెలల క్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరధయాత్రా వాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 2వవార్డు పరిధిలోని యాకశిరి రమణయ్యకుటుంబాన్ని,



6వవార్డు పరిధిలో కొల్లా కృష్ణయ్య కుటుంబాన్ని, 11వ వార్డు పరిధిలోని యడ్లపల్లి సుబ్బారావు కుటుంబాన్ని, షేక్ శిరాజ్ కుటుంబాన్ని, 15వ వార్డులోని పోట్లూరు సుబ్బరత్నమ్మ కుటుంబాన్ని వారు పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజిక సేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడారు. ఆర్థికసాయ మందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, పలువురు ఆయా ప్రాంతాల ప్రముఖులు, ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, అచ్చోలు నార శింహారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలి : డీఎంఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వ్యాధులనివారణకు వైద్య, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుస్సేనమ్మ కోరారు. ఆమె శుక్రవారం ఆత్మకూరులోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక గిరిజనకాలనీని, నెల్లూరుపాళెంలోని వివిద ప్రాంతాలను కూడా పరిశీలించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కావడంతో ఏవిదంగా అమలుచేస్తున్నారో అని ఆమె ఇంటింటికెళ్ళి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ.. అందరూ తప్పకుండా ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. డెంగ్యు, మలేరియా, చికెన్‌గున్యాలు ప్రబలకుండేలా తగిన జాగ్రత్తలు పాటించాలని, దోమలనివారణకు తగు చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాలపరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిహెచ్ఈఓ సిద్ధం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం సారథ్యంలో జనరంజకంగా ఏడాదిపాలన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి పేదరికనిర్మూలన లక్ష్యం కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండుకళు ళ్ళగా భావిస్తూ పాలనసాగిస్తున్న పాలనాదక్షుడని, పాలనానుభవశాలి అని పేరుగాంచగా తనవంతుగా ఆదరించిన ఆత్మ కూరు ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సారథ్యంలో ఏడాది పాలన అత్యంత జనరంజకంగా సాగింది. తన అనుభవంతో ఆత్మకూరులో అన్నింటినీ సరిచేస్తూ గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అనూహ్యంగా అభివృద్ధి సాధిస్తు న్నారు. పార్టీపరంగా ఆత్మకూరులో గతంలో నాయత్వం సరిగాలేక నాయ కులు, కార్యకర్తలు అయోమయం పరిస్థితిలో ఉండగా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు రామనారాయణరెడ్డి ఇక్కడ పోటీచేయగా పార్టీని, గతంలో ఆయన చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు విజయం చేకూర్చడంతో పార్టీపరంగా క్యాడర్‌లో ఉత్సాహం నెలకొంది, పార్టీ సభ్యత్వంలో ఆనం సారథ్యంలో అందరి సమిష్టికృషితో రాష్రంలో 1.49 లక్షలతో తృతియస్థానంలో నియోజకవర్గం నిలిచింది. శాశ్వతసభ్యత్వంలో రాష్ట్రంలో ద్వితియస్థానంలో ఉంది. అధిష్టానం ఏ పిలుపునిచ్చినా కమిటీల ఏర్పాటు, తదితర కార్యక్రమాలను త్వరతిగతిన లక్ష్యం అధిగమిస్తున్నారు. రాష్ట్రంలో, ఆత్మకూరు నియోజకవర్గంలో గత పదేళ్ళుగా అభివృద్ధి నిర్లక్ష్యానికి గురికాగా సరైన సంక్షేమం జరగలేదు. గతంలో ఆనం ఆత్మ కూరు నియోజకవర్గంలో వేలాదికోట్ల రూపాయలతో అభివృద్ధి సాధించారు, అనేక విద్య, వైద్య, పాలనా సంస్థలను సాధించారు. అయితే గత పదేళ్ళుగా ఇక్కడ ప్రగతిపడకేసింది. చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబుల సారథ్యం లో భావితరాల ఉజ్వలభవిష్యత్తుకు, నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అబివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం కోసం మంత్రి రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా కృషిచేస్తునారు. పంచాయతీల్లో 378పనులు 23.9కోట్లరూ పాయలతో ప్రారంభించారు, సిసిరోడ్ల నిర్మాణాలకు కేంద్రనిధులుతో 53,348 సిమెంటురోడ్లు మంజూరు చేయించగా పనులు జరుగుతున్నాయి, 6.37కోట్లరూపాయలతో బైపాస్‌రోడ్డు ఆధునీకరించనున్నారు. 2.66 కోట్లతో హాస్టల్స్ భవనాలకు మరమ్మత్తులు చేయిస్తున్నారు, ముఖ్యమంత్రి చేతులమీదుగా నారంపేట వద్ద 37కోట్లరూపాయలతో పనులు పూర్తిచేసిన పారిశ్రామిక పార్కును ప్రారంభించి, పరిశ్రమలు తేనున్నామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించనున్నామని ఆనం హామీ ఇచ్చారు. బిసి గురు కుల పాఠశాలను మంజూరుచేయించి నలుగురు మంత్రులను రప్పించి ప్రారంభించారు, విరువూరు కలువాయి రోడ్డుకు 6కోట్లు మంజూరు చేయించారు. వీర్లగుడిపాడు, నాగులపాడు, నారంపేట రోడ్లకు 9కోట్లు మంజూరుచేయించారు. వీర్లగుడిపాడునుండి 15కోట్లతో వంతెన, రోడ్డు వేసి మండల కేంద్రమైన సంగంకు చేరువచేస్తు న్నామని, రామస్వామి పల్లి నల్లగొండ్ల రోడ్డుకు 6కోట్లు మంజూరయ్యాయని, 1.5కోట్లు పంచాయతీరాజ్ అతిధిగృహానికి మంజూరు చేయించామని, ఐదు విద్యుత్ సబ్‌స్టేషన్లకు, చేజర్ల, అనంతసాగరం మండలాల్లో అగ్నిమాపక




కేంద్రాలు మంజూరు చేయించేలా హామీ తీసుకున్నామని, నాడు 100 పడకల హాస్పిటల్‌గా తాను మంజూరు చేయించగా గత పదేళ్ళలో ఎలాంటి అభివృద్ధి లేనందున ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ప్రస్థుతానికి 150పడ కలుగా, భవిష్యత్తుతో 300పడ కలుగా వృద్ధిచేయనున్నామని, అదనపు భవనాలకు 16కోట్లు మంజూరు చేయించానని, సోమశిలలో 30పడకల హాస్పిటల్ సాధించనున్నామని, గ్రామాల్లో దాహార్తికి 83.34కోట్లు మంజూరు చేయించానని, ఇంటింటికీ కొళాయి పథకం జలజీవన్‌మిషన్ కేంద్ర ప్రభుత్వ నిధులు 870కోట్లతో మంజూరు చేయించామని, సోమశిల ప్రాజెక్టు గేట్లు, రోప్ మరమ్మత్తులకు 117కోట్లు మంజూరుచేయించానని, నాడు 1600కోట్లతో ఆనం సంజీవరెడ్డి హైలెవల్‌కెనాల్ సాధించుకోగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి పనులు ప్రారంభమయ్యేలా చేశానని, వెలుగుగొండ ప్రాజెక్టు పనులు పూర్తిచేయించి ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం, మర్రిపాడు మండలాలకు సాగునీరందించేలా కృషి చేస్తున్నామని, 86వేల ఎకరాలకు సాగునీరందగలవని మంత్రి రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

# పరామర్శలో ప్రేమ, మాటల్లో మానవత్వం.. కాకాణి పూజితమ్మ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం, పోర్టు రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకట తిరుమలమ్మపాళెం గ్రామానికి చెందిన వెంకట కృష్ణయ్యను, నెల్లూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకురాలు కాకాణి పూజితమ్మ మానవీయతను చాటారు. వైద్యులతో వెంకటకృష్ణయ్య ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్న ఆమె, మెరుగైన చికిత్స అందించేందుకు సూచనలు ఇచ్చారు. పరామర్శ సమయంలో బాధితుడిని ఉద్దేశించి ఆమె చెప్పిన 'ధైర్యంగా ఉండండి.. అంతా మంచే జరుగుతుంది' అనే మాటలు అతనికి ధైర్యాన్నిచ్చాయి. ఆమె స్వభావంలో కనిపించిన సానుభూతి, ప్రేమతో పలికిన మాటలు ఆసుపత్రి వాతావరణాన్ని కుదిపేశాయి. కేవలం రాజకీయ నేతగా కాకుండా, ఒక మానవతావాది కోణంలో స్పందించిన ఆమె, నేడు ప్రజల మనసుల్లో మరింత స్థానం సంపాదించారు.

# ఉద్యోగులలోని ప్రతిభను వెలికి తీయడం అభినందనీయం



## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఈనాడు, ఈటీవీ సౌజన్యంతో ఛాంపియన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమానికి కమిషనర్ వై.ఓ నందన్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతిరోజు విధుల నిర్వహణలో ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కలిగించే దిశగా రూపొందించిన కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటుచేసిన చెస్ పోటీలో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు ఆసక్తి చూపి, పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఉద్యోగుల మధ్య బృంద నైపుణ్యాలకు తోడు క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని కమిషనర్ ప్రశంసించారు. ప్రతి నెల ఇలాంటి వినూత్న క్రీడా కార్యక్రమాలతో నగరపాలక సంస్థ సిబ్బందిలోని విభిన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈనాడు బృందం కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం చెస్ కాంపిటీషన్‌లో విజేతలుగా నిలిచిన నగర పాలక సంస్థ ఉద్యోగులకు, ఈనాడు మేనేజర్ దుర్గాప్రసాద్ తో కలిసి కమిషనర్ జ్ఞాపికలను అందజేశారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత అన్నారు. శుక్రవారం ఉదయం భారతీయ స్టేట్‌బ్యాంక్ 70వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా రెడ్‌క్రాస్ సౌజన్యంతో రంగనాయకులపేట భారతీయ స్టేట్‌బ్యాంకు రీజనల్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత హాజరై రక్తదాన ప్రాధాన్యతను వివరించారు. సమాజంలో రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని నిలుపుతుం దన్నారు. శారీరకంగా రక్తదానంతో అనేక ప్రయోజనాలున్నాయన్నారు. ప్రతిఒక్కరూ కూడా రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ పి.మురళీనాయక్ మాట్లాడుతూ.. సమాజ సేవలో ఎస్‌బిఐ ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు వారి పరిధిలోని రైతుసేవా కేంద్రానికి వెళ్లి జాబితా పరిశీలించుకుని ఈకే వైసీ చేయించు కోవాలని ఇన్‌చార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 5మండలాలకు సంబంధించిన రైతులు ఉదయం 10:30 నుంచిసాయంత్రం 5 గంటల లోపు జాబితాల్లో వచ్చిన రైతులుతమ ఆధార్ కార్డుతో రైతు సేవ కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి వేలిముద్ర వేసి తమ ఈకేవైసీ పూర్తి చేయించు కోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎల్బీవోపై సస్పెన్షన్ వేటు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి అటవీశాఖ రేంజ్ పరిధిలోని ఉదయగిరి మండలం శకునాలపల్లి ఫారెస్టు బీట్ అధికారి భానుతేజను సస్పెండ్ చేస్తూ జిల్లా అటవీశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారని రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా శుక్రవారం తెలిపారు. శకునాలపల్లి వీఎస్ఎస్‌లో ఉన్న జామాయిల్ కర్రను ఎఫ్బీవో భానుతేజ అక్రమంగా తరలించి సొమ్ము చేసుకోవటంపై వీఎస్ఎస్ వైస్ ఛైర్మన్, సభ్యులు రేంజ్ అధికారికి ఇటీవల ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన ఆయన జరిగిన ఘటనపై జిల్లా అటవీ శాఖాధికారి నివేదిక పంపారు. దాంతో ఎఫ్బీఓ బానుతేజను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సూర్యుని అస్తమయం బహు వినోదం




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఉదయం నుండి పరచండ వేడితో దడ పుట్టించిన సూర్యుడు సాయంత్రం 6గంటల సమయంలో అస్తమించిన సమయంలో ఆకాశంలో ఏర్పడిన సూర్యుని ప్రతిబింబాన్ని ప్రతి ఒక్కరు. పగటి వేళల్లో పరచండా ప్రతాపం చూపిన సూర్యుడు సాయంత్రం 6గంటల సూర్యుడు అస్తమించే సమయంలో అస్తమించే సమయంలో మేఘాల వద్ద ప్రత్యేక ఇంద్ర ధనుస్సుల మారి పలువురిని ఆనంద భరితులుగా చేశారు. ఈలా ఉదయాన్నే ప్రతి ఇంటికి వెలుగు నింపే సూర్యుడు సాయంత్రం సూర్యుడు ఈ లా ప్రజల కన్నులకు అలంకార ప్రయంగా దర్శనమిచ్చారు. ఇలాంటి ఘటన ఎప్పుడో సంవత్సరంలో కొన్ని రోజులు మాత్రమే జరుగుతుందని పండితులు తెలుపుతున్నారు.

## ఏసీపీగా రఘునాథ్ రావు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా రఘునాథ్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడ సీఆర్డీఏలో అసిస్టెంట్ డైరెక్టర్ పని చేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగానికి అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా బదిలీపై వచ్చారు. గతంలో రఘునాథ్ రావు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా పనిచేసి ఉన్నారు. మళ్లీ 10 సంవత్సరాల తర్వాత అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా టౌన్ ప్లానింగ్ విభా గాన్ని రావడం జరిగింది. నూతన అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా బాధ్యతలు చేపట్టిన రఘునాథ్ రావును పలువురు అభినందించారు.

## నగర పాలక సంస్థ ఈఈగా అనిల్ కుమార్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు నగరపాలక సంస్థలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న అనిల్ కుమార్‌ను ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బదిలీ చేశారు. దీంతో ఆయన నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో నగరపాలక సంస్థలో డీఈగా అనిల్ కుమార్ పనిచేసి ఉండడంతో ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా మళ్లీ నెల్లూరు రావడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## కమిషనర్ ను కలిసిన పలువురు అధికారులు





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బీఎంవీ నరసింహా రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఇన్‌చార్జ్ ఈఈగా అనిల్‌కుమార్ బాధ్యతలను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగం ఏఈగా అర్చిత బాధ్యతలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా రఘునాధరావు బాధ్యతలను స్వీకరించారు. ఎఫ్ఎపి ఎగ్జా మినర్‌గా డి.సింహాద్రి బాధ్యతలను స్వీక రించారు. ఈ మేరకు నూతనంగా బాధ్య తలు స్వీకరించిన వారు కమిషనర్ వై.ఓ నందన్ ను ఆయన చాంబర్లో కలుసుకొని శుభా కాంక్షలు తెలియజేశారు.